


సమస్యలు పరిష్కరించాలని ధర్నా

గోకవరం : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఎపిఎస్ఆర్‌టిసి గోకవరం డిపోలో ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో గేటు వద్ద ధర్నా నిర్వహించామని యూనియన్ కార్యదర్శి పైడిమళ్ల లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ తో పాటు ఆర్‌టిసి ఉద్యోగులు పాల్గొన్నారన్నారు. సమస్యలను డిపో మేనేజర్ సుచరిత మార్గారెట్‌కి, తహశీల్దార్‌కు వినతిపత్రాల ద్వారా వివరించామన్నారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని, పిఆర్‌సి ప్రకటించాలని, ఎరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1/19 సర్క్యులర్ తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. మహిళల ఉచిత బస్సు సర్వీసులకు బస్సులు, సిబ్బంది ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల వీరబాబు, ఎ.కృష్ణ, చీకటి వెంకటేష్ జాయింట్ సెక్రెటరీ బొమ్మిరెడ్డి భాస్కర్, బొచ్చు వీరేంద్రనాథ్ పాల్గొన్నారు.

అమ్మో... జులై

- తీరప్రాంత వాసుల్లో వరద భయం
- అత్యధికంగా జులైలోనే వరద
- ఏటా గోదావరి వరద తాకిడికి మునుగుతున్న లంకలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జులై నెల వచ్చిందంటేనే గోదావరి తీర ప్రాంతాలు, లంక వాసుల్లో వరద గుబులు రేగుతోంది. సాధారణంగా ఆగస్టు నుంచి వరద సీజన్ ప్రారంభమయ్యేది. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జులైలోనే గోదావరి ఎరుపు రంగును పులుముకుంటుంది. అంతేకాకుండా లంకలపై ఉగ్రరూపం చూపుతోంది. ఏటా వరద ముంపుతో లంక గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు కూడా గోదావరి ఉగ్రరూపానికి ఒక కారణంగా మారుతున్నాయి.

ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు క్రమంగా గోదావరికి చేరుతోంది. భద్రాచలం వద్ద శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 15.4 అడుగుల నీటి మట్టం నమోదైంది. ఎగువ ప్రాంతాల నుంచి 98,609 క్యూసెక్కులు కాటన్ బ్యారేజీకి చేరుతున్నాయి. దీంతో కాటన్ బ్యారేజీకి చెందిన గేట్లలో ధవళేశ్వరం ఆర్మ్‌లో 37 గేట్లు, ర్యాలి ఆర్మ్‌లో 20, మద్దూరు ఆర్మ్‌లో 11, విజ్జేశ్వరం ఆర్మ్‌లో 14 గేట్లను 0.40 మీటర్ల మీర పైకెత్తి 99,689 క్యూసెక్కుల అదనపు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.70 అడుగులు నమోదైంది. జిల్లాలో రబీ సాగు వ్యవసాయ అవసరాలకు తూర్పు డెల్టాకు 3900, మధ్య డెల్టాకు 2450, పశ్చిమ డెల్టాకు 5800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు ఇదే రీతిలో ఇన్‌ఫ్లో ఉండే అవకాశం ఉంది, దీని వల్ల భయపడాల్సిన అవసరం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

గతేడాది జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలలు భద్రాచలం ఏజెన్సీతో పాటు కోనసీమలోని నదీ పరివాహక ప్రాంతవాసులను వరద భయం కంటిమీద కునుకులేకుండా చేసింది. గోదావరికి ఉప నదులైన ప్రాణహిత, ఇంద్రావతి, శబరి నదుల నుంచి వరద నీరు వచ్చి చేరడంతో ప్రతి ఏటా గోదావరి మరింత ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉంటుంది. 2022 జులై 16న భద్రాచలం వద్ద నమోదైన 71.3 అడుగుల నీటిమట్టం నమోదైంది. 1986లో 74 అడుగుల నీటి మట్టం నమోదైన విషయం విధితమే. 35 సంవత్సరాల తర్వాత 70 అడుగుల మార్కును మరోసారి దాటింది. 2022 జులై 17 భద్రాచలం వద్ద 48 అడుగుల నీటిమట్టం నమోదు కాగా ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద 21.70 అడుగుల నీటిమట్టం నమోదై మూడో హెచ్చరికను దాటి ప్రవహించింది. కాగా అయింది.

జులైలోనే అత్యధిక సార్లు వరద పోటు

1953 నుంచి ఇప్పటి వరకు గోదావరి 30 సార్లు మూడో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించింది. గోదావరి నదీ చరిత్రలో రికార్డు చేసిన వివరాల ప్రకారం 1953లో తొలిసారి 72.5అడుగుల మేర వరద రావడంతో నదీ తీర గ్రామాలన్నీ కొట్టుకుపోయాయి. 1986లో 74.6 అడుగుల రికార్డుస్థాయి వరద రావడంతో ఊళ్లకు ఊళ్లు కొట్టుకుపోయాయి. వందలాది గ్రామాలు జల సమాధి అయ్యాయి. సర్వం కోల్పోయిన అనేక గ్రామాల ప్రజలు మెరక ప్రాంతాల వైపు ఇళ్లు నిర్మించుకొని వరద బాధల నుంచి బయటపడ్డారు. 1990లో 70.8 అడుగులు రావడంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లాలో పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, కుక్కునూరు, వేలేరుపాడు, వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, చింతూరు మండలాల్లో వరద బీభత్సానికి పెద్ద సంఖ్యలో గోదావరి పరివాహక లోతట్టు గ్రామాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. జూలైలోనే గోదావరి 11సార్లు తొలి ప్రమాద హెచ్చరికను దాటడమే కాకుండా ఇందులో నాలుగుసార్లు తుది ప్రమాద హెచ్చరికను (53అడుగులు)సైతం దాటడం గమనార్హం. 1972జూలై 6న 44.3 అడుగుల గోదావరి నీటిమట్టం నమోదైంది. 1976 జూలై 22న 63.9 అడుగులు, 1988 జూలై 29న 54.3, 2003 జూలై 27న 45.8, 2008 జూలై 6న 47.3, 2013 జూలై 19న 57, 2013 జూలై 24 56.7, 2016 జూలై 12న 52.4 అడుగుల నీటిమట్టం నమోదు అయ్యింది. కాగా 2022 జులై 16న 71.3 అడుగుల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 1986 ఆగస్టు 16న 24.55 అడుగుల గరిష్ట నీటిమట్టం నమోదైంది. ఇదే సందర్భంలో బ్యారేజీ వద్ద కేజీ కొట్టుకుపోయింది. 1990 ఆగస్టు 25న 22.75 అడుగుల నీటిమట్టం, 2006 ఆగస్టు ఆగస్టు 7న 22.80 అడుగుల, 2022 జులై 17న 21.70 అడుగుల నీటిమట్టం నమోదైంది.

ఆందోళనలో పరివాహక ప్రాంత ప్రజలు

గతేడాది ధవళేశ్వరం బ్యారేజీ ఎగువను ఉన్న సీతానగరం మండలంలోని ములకల్లంక గ్రామం పూర్తిగా నీట మునిగింది. దిగువన అయినవిల్లి మండలం ముక్తేశ్వరం వద్ద కాజ్‌వేపై, మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్‌వే, పి. గన్నవరం మండలం చాకలిపాలెం కాజ్‌వేల వద్ద డేంజర్ బెల్స్‌మోగాయి. పి. గన్నవరం మండలం చాకలిపాలెం వద్ద కోనసీమ - పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే కనకాయిలంక కాజ్‌వే వరద నీటిలో మునిగిపోవటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు .రాజమహేంద్రవరంలో పుష్కర్ ఘాట్, కోనసీమలోని కొన్ని బలహీన ఏటిగట్ల వద్ద ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి వరద పోటును కొంత మేర కట్టడి చేశారు. కోటిలింగాలపేట, శేషయ్యమెట్ట, ఆర్యాపురం, మల్లయ్యపేట, ధవళేశ్వరంలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి.



గతేడాది జులైలో వచ్చిన వరదలకు లంక ప్రజలపాట్లు(ఫైల్)



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు

సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలి

హార్లిక్స్ ఫ్యాక్టరీ గేట్ మీటింగ్‌లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

దేశ వ్యాప్తంగా ఈ నెల 9న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో పాల్గొనివిజయవంతం చేద్దామని హార్లిక్స్ ఫ్యాక్టరీ గేట్ మీటింగ్‌లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరావు పిలుపునిచ్చారు. శుక్రవారం బొమ్మూరులోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, కనీస వేతనం రూ.26వేలు కోసం, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఈ సమ్మె జరుగుతుందన్నారు. 10 గంటల పని విధానం, రాత్రి సమయంలో మహిళల పనిచేసే విధానాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో నూతన మార్కెట్ విధానాన్ని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, రుణాల రద్దు చేయాలని, రైతులకు అన్ని విధాల సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణ రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను బిగించకూడదన్నారు. కరెంటు ఛార్జీల పెంపునపు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్లకు వ్యతిరేకంగా, బిజెపి దాని అనుబంధ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం సత్తా చాటేందుకు జూలై 9 జరిగే సమ్మె ఒక మచ్చు తునకగా నిలబడాలన్నారు. కార్మికుల బలం చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి హార్లిక్స్ యూనియన్ కార్యదర్శి కర్రి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా నాయకులు టి.అరుణ్, ఎస్ఎస్.మూర్తి, కెఎస్‌వి.రామచంద్రరావు, బి.పూర్ణిమరాజు, హార్లిక్స్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు డి.శేషారావు, రంగారావు, బి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

కామరాజుపేటలో టిబి ముక్త భారత్ అభియాన్

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని కామరాజుపేటలో శుక్రవారం ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి నిఖిత పాల్గొని మాట్లాడారు. టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దుకొనేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో130 మందిని పరీక్షించారు. వారిలో 44మంది నుంచి కళ్లే పరీక్షకు శ్యాంపిల్స్ సేకరించామన్నారు. స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులకు టిబిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి ఎస్.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఎంఎల్‌హెచ్‌పిలు వినోలియా, స్వామి, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంస్థ సహకారంతో, ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతులను నిర్వహిస్తోందని ఎంపిడిఒ వివివిఎస్.రామారావు తెలిపారు. ఉండ్రాజవరం జడ్‌పిహెచ్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 120 మందికి కుట్టు మిషన్లు అందజేసేందుకు అనుమతులు లభించాయన్నారు. ట్రైనర్ మచ్చ మాణిక్యమ్మ మాట్లాడుతూ ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్‌లుగా 121 మంది శిక్షణ పొందుతున్నారని తెలిపారు. 90 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్ ఉందుర్తి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కుట్టిన వివిధ రకాల డ్రెస్‌లను ప్రదర్శించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న, అన్ని పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్తా కార్యక్రమంలో భాగంగా బేసిక్ పరీక్షల నిమిత్తం విద్యార్థులందరికీ హిమోగ్లోబిన్, ఎత్తు, బరువు, ఛాతి, తల చుట్టు కొలతలు పరీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కె.రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ఆర్.సత్యవతి, విలేజ్ హెల్త్ సెక్రటరీ, ఎంఎల్‌హెచ్ పి విజయలక్ష్మి, సిహెచ్‌ఒ రోజా, విజయ్ కుమార్, హెచ్ఎం సుభద్రభాను, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అల్లూరి జయంతిని నిర్వహించారు.

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గోరక్షణ పేట, గణేష్‌చౌక్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వి.రాంబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు పూల మాల వేసి నివాళులర్పించారు. ఆర్ట్స్ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర, ఆయన బాటలో విద్యార్థులు ఎలా నడుచుకోవాలి అనేదానిపై అవగాహన కల్పించారు. ఎస్ఎఫ్ఐ ఆర్ట్స్ కాలేజ్ ప్రెసిడెంట్ బాలాజీ, నాయకులు హేమంత్, జిల్లా నాయకులు చైతన్య తదతరులు మాట్లాడారు. తాము వచ్చే వరకూ అల్లూరి విగ్రహాలకు కనీసం పూలమాలలు సైతం వేయకపోవడం దారుణమన్నారు. గిరిజనులకు నేటికీ కనీస వసతలు లేవని, విద్య వైద్యం సక్రమంగా అందట్లేదన్నారు. ఈ సందర్భంగా ఆలపించిన గీతాలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో కార్తీక్, సాహితి, సౌమ్య, బాలాజీ, మౌళి, తేజ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ : కలెక్టరేట్‌లో నిర్వహించిన అల్లూరి జయంతిలో కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అల్లూరిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.చిన్నరాముడు, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, సిపిఒ ఎల్.అప్పల కొండ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ధవళేశ్వరం మసీద్ సెంటర్ వద్ద మాజీ ఉప సర్పంచ్ మెండా సత్తులు ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. ఆళ్ల ఆనందరావు, సాధనాల శివ, బొబ్బిలి శ్రీనివాసరావు, శ్రీరంగం బాలరాజు, ముత్యాల పోసి కుమార్, మెండా రాజేష్, యడ్ల వెంకటేష్, నరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు,

అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్య సాహసాలు యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్‌పి నరసింహకిషోర్ అన్నీరు. ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించి అల్లూరి జయంతిలో ఆయన పాల్గొన్నారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పిలు ఎన్‌బిఎం.మురళీకృష్ణ, ఎల్.అర్జున్, ఎల్.చెంచిరెడ్డి, డిఎస్‌పిలు. సిఐలు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి పర్యవేక్షణలో చరిత్ర, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. చరిత్ర విభాగాధిపతి డాక్టర్ బి.అంజనీకుమారి, జాతీయ స్వచ్ఛంద సేవ విభాగాధిపతులు డాక్టర్ బి.భవాని, డాక్టర్ బి.మల్లికార్జున, పి.మురళీకృష్ణ పాల్గొన్నారు

నిడదవోలు : సిఐటియూ, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిడదవోలు గాంధీనగర్‌లో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. జువ్వల రాంబాబు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో దయామణి, గంటి కృష్ణ, జి.డానియేల్, సాయి రామకృష్ణ, రాజు, బాబ్జి, జి.రాంబాబు, నరేష్ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : వెలగదుర్రులో క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో అరిగెల మల్లికార్జునరావు, దుర్గా ప్రసాదు, జవ్వాది వినయ్, వాకలపూడి తదితరులు పాల్గొన్నారు.

కడియం : కడియంలో నిర్వహించిన అల్లూరి జయంతిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు పాల్గొన్నారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుసునూరి బాబులు, దాసరి నాగేంద్ర, సర్కార్ భాష, దొడ్డా బుజ్జి, జి.వాసు, పాల్గొన్నారు.

దేవరపల్లి : మండలంలో పలు చోట్ల అల్లూరి సీతారామరాజు జయంతిని నర్వహించారు. గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకట్రారాజు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అల్లూరి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు సువర్ణరాజు, ఎంపిపి దుర్గారావు, ఎంపిడిఒ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట: అల్లూరి స్ఫూర్తితో విద్యారంగాన్ని కాపాడుకుందామని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. రంగంపేట జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వమించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడారు. అల్లూరి పోరాట స్ఫూర్తి గొప్పదని, ఆయన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులు ఉద్యమించాలన్నారు. రంగంపేట మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించాలని 2019 నుంచి ఎస్ఎఫ్ఐ వివిధ రూపాల్లో పోరాడుతుందన్నారు. ప్రస్తుత ఎంఎల్‌ఎ రామకృష్ణారెడ్డి విద్యాశాఖ మంత్రిని కలిసి డిగ్రీ కాలేజీ కోసం వినతిపత్రం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. డిగ్రీ కళాశాలను మంజూరు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణికంఠ, హేమ కిరణ్, పవన్ కుమార్, నాని పాల్గొన్నారు.



కమిషనర్‌కు సమ్మె నోటీసు అందిస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందజేత

ప్రజాశక్తి -కొవ్వూరు

ఏడేళ్లుగా జీతాలు పెంచకపోవడంతో సమ్మె చేపడుతున్నట్టు మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు శుక్రవారం కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీంగ్ కార్మికులు ఆందోళనలు చేస్తున్నారన్నారు. ఈ ఉద్యమానికి మద్దతుగా కొవ్వూరులో సమ్మె నోటీస్ ఇచ్చినట్టు తెలిపారన్నారు. సిఐటియు జెఎసి నాయకులు ఎం.సుందర్‌బాబు, పి.గురునాథం మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల జీతాల పెంపు, తల్లికి వందనం పథకంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను షరతులు లేకుండా మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.75వేలు నష్టపరిహారం, రూ.5 లక్షల నుంచి ఏడు లక్షలకు పెంపు, దహన సంస్కారాలకు ఇచ్చే మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.20వేలకు పెంచాలన్నారు. ఆప్కాస్ ద్వారా రిటైర్డ్ అయిన, లేదా చనిపోయినా, అనారోగ్యాం పాలైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. గ్రాడ్యుటీ చెల్లింపుతో పాటు, కోవిడ్ బదిలీ కార్మికులు, క్లాప్ డ్రైవర్లకు జిఒ 36 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాలపై టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-తాళ్లపూడి

కూటమి ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై టిడిపి శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించింది. తాడిపూడిలో కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు నామా కొండబాబు, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, కూటమి నాయకులు చెన్నా సత్యనారాయణ, నామా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రతి వ్యక్తి చిన్నతనం నుంచి దేశభక్తి పెంచుకుంటూ దేశం ప్రజల కోసం అవసరమైన వస్తువులను తయారు చేయాలని పైడిమెట్ట ఎంపిపి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు అన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతిని నిర్వహించారు. పింగళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ వెంకయ్య జాతీయ జెండాను ఎవరి సూచనలు మేరకు ఏ రంగులు చిహ్నంతో రూపొందించారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, సిబ్బంది పాల్గొన్నారు.

మితిమీరిన అభిమానం - ప్రజలు బెంబేలు

ప్రజాశక్తి-కడియం

కొంత మంది కుర్రకారు అభిమానం పేరుతో మితిమీరి ప్రవర్తించడంతో ప్రజలు విస్మయం చెందుతున్నారు. డిజె సౌండ్ బాక్స్‌లు పెట్టి డ్యాన్సులు, కేకలు, సైలెన్సర్లు తీసిన మోటార్ సైకిల్ మోతలు, బైకులపై ప్రమదాకర విన్యాసాలు వంటి చేష్టలతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. కొన్నేళ్లుగా నాయకులు, సినీ హీరోలు, యోధులు పుట్టినరోజు వేడుకలు అంటూ యువత చేస్తున్న హడావుడి, హంగామా అంతా ఇంతా కాదు. కొన్ని సందర్భాల్లో యువకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, అదుపుతప్పి ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. శుక్రవారం రంగా జయంతి సందర్భంగా కడియంలో యువకులు అదే ఒరవడి కొనసాగించారు. చిన్నారులు సైతం స్కూళ్లకు డుమ్మా కొట్టి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. యువకులు చేస్తున్న చేష్టలను పోలీసులు సైతం చూస్తూ ఊరకుండిపోవడం, పోలీసులు అదుపు చేద్దామంటే నాయకులు ఫోన్లు చేసి అడ్డుపడడం తదితర విషయాలను గ్రామ పెద్దలు తప్పుబడుతున్నారు.

కార్టూ'నిజం'



లయన్స్ క్లబ్ రాజమండ్రి మహిళ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

లయన్స్ క్లబ్ రాజమండ్రి మహిళ వారి 2025 - 26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గాదాలమ్మ నగర్‌లోని మాటూరి రంగారావు, మంగతాయారుల లయన్స్ భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ, లయన్ బచ్చు శ్రీదేవిని అధ్యక్షురాలిగా, లయన్ మాటూరి సౌమ్యను కార్యదర్శిగాను, లయన్ మన్యం లావణ్య జ్యోతిని కోశాధికారిగా, 35 మంది కార్యవర్గ సభ్యులుగాను ప్రమాణం చేయించారు. ముఖ్య అధికారిగా విచ్చేసిన జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ మహిళ జిల్లాలోనే ప్రతిష్టాత్మక క్లబ్ అన్నారు. ఈ క్లబ్ లోని మహిళలు ప్రతి సంవత్సరం పేదలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే రీతిలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అధ్యక్షురాలు బచ్చు శ్రీదేవి మాట్లాడుతూ క్లబ్ మెంబర్స్ సహకారంతో ఐక్యత పాటిస్తూ మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.కార్యదర్శి సౌమ్య సేవా కార్యక్రమాలను వివరించారు. కోశాధికారి లావణ్య జ్యోతి ఫైనాన్షియల్ బడ్జెట్‌ని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న క్లబ్ మెంటార్ మాటూరి మంగతాయారు నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బివిఎన్.రెడ్డి, గ్రంధి వెంకటేశ్వరరావు, విశ్రాంత. ఇంజినీర్ కొల్లూరి గోపాలకృష్ణ, ఆర్‌సి కనక కుమారి, లీలా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గతేడాది పాలకవర్గం అల్లాడ కవిత, జి.మాధవీలత, పి.అరుణకుమారి నూతన కార్యవర్గానికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు. అనంతరం ఐదుగురు వైద్యులు, ఒక చార్టెడ్ అకౌంటెంట్‌ను సత్కరించారు. 100 మందికి పైగా క్లబ్ సభ్యులు, అతిథులుగా పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.



నూతన కార్యవర్గంఇదే..

ప్రజల అవసరాలను తీర్చేది కూటమి ప్రభుత్వమే...

ప్రజాశక్తి- నల్లజర్ల

ప్రజల అవసరాలు తీర్చేది కూటమి ప్రభుత్వమేనని ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు అనంతపల్లి, నవీపేట గ్రామాల్లో. జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అబివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యుత్ సమస్య తీర్చాలని, రోడ్లను వేయాలని, కమ్యూనిటీ హాల్‌కు ప్రహరీ నిర్మించాలని అనంతపల్లిలో ఎస్‌సి కాలనీ వాసులు ఎంఎల్‌ఎకు విన్నవించారు. దీనికి ఎంఎల్‌ఎ స్పందించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీదేవితో మాట్లాడారు. రెండు రోజుల్లో ఈ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జమ్ముల వీరవెంకటసతీష్, మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, నాయకులు షేక్ మేరా సాహెబ్, వలిరెడ్డి సతీష్. మద్దాల శివ, యడ్లపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను అందిస్తున్న ఎంఎల్‌ఎ మద్దిపాటి

నేరాలు ఘోరాలు

యువకుడు దారుణహత్య

ప్రజాశక్తి - సామర్లకోట

మండలం పి.వేమవరంలో యువకుని దారుణ హత్య కలకలం రేపింది. ఒక యువతితో నడిపిన ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు దారి తీసిందని తెలుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన నొక్కు కిరణ్ కార్తీక్ (19) అదే గ్రామానికి చెందిన కృష్ణ ప్రసాద్ సోదరితో ప్రేమ వ్యవహారం నడుపుతున్నాడనే కోపంతో కార్తీక్‌ను గత నెల 24న రాత్రి కృష్ణ ప్రసాద్ పార్టీకని పిలిచాడు. పి.వేమవరం పక్కనే ఉన్న బ్రహ్మానందపురంలో ఒక లేఅవుట్లో స్నేహితుని సాయంతో కిరణ్‌ను గొంతు నులిమి హత్య చేసి శవాన్ని అక్కడే మట్టి గుట్టల మధ్య పాతి పెట్టి పరారయ్యారు. గత నెల 26న తన కుమారుడు కిరణ్ ఆచూకీ కనిపించడం లేదని తండ్రి వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టారు. పది రోజుల తరువాత నిందితులు కృష్ణ ప్రసాద్, దూలపల్లి వినోద్ స్థానిక విఆర్ఓ వద్ద హత్యా నేరం అంగీకరించి లొంగిపోయారు. పోలీసులు నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారిని సంఘటనా స్థలానికి తీసుకెళ్లి కిరణ్ మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. సిఐ ఎ.కృష్ణ భగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ భార్యను వేధిస్తున్న భర్త, అత్తమామలపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని మెర్లపాలెం గ్రామానికి చెందిన నిచ్చిన కోళ్ల రాజేశ్వరికి గ్రామానికి చెందిన నిచ్చిన కోళ్ల రామాంజనేయులుతో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్న కానుకలతో పాటు లాంఛనాలు అందజేశారు ఇటీవల కాలంలో భర్త రామాంజనేయులతో పాటు, అత్తమామలు అదనపు కట్నం తేవాలంటూ తరచూ వేధిస్తున్నారు. వీరు వేధింపులు తట్టుకోలేక శుక్రవారం స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

విద్యుదాఘాతానికి బాలిక మృతి

ప్రజాశక్తి- కొవ్వూరు

ధర్మవరంలో శుక్రవారం విద్యుదాఘాతానికి గురై జొన్నకూటి సౌమ్య (14) మృతి చెందింది. కరెంటు స్తంభం నుంచి ఇంటికి వచ్చే సర్వీస్ వైర్లు కిందికి వేలాడుతున్నాయి. సౌమ్యకు ఈ వైర్లు తగిలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. వెంటనే కుటుంబ సభ్యులు గుర్తించి కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలో మృతి చెందింది. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు కేసు నమోదు చేశారు.

తండ్రి మందలించాడని ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆలమూరు

తండ్రి మందలించాడని మనస్తాపంతో కుమారుడు కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం వెలుగు చూసింది. ఎఎస్ఐ సూర్యచంద్రరావు తెలిపిన వివరాలు ప్రకారం చెముడులంకకు చెందిన మీసాల ఆదినారాయణ రెండ కుమారుడు శివప్రసాద్(17) రావులపాలెం జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. శివప్రసాద్ కాలేజీకి సరిగా వెళ్లడం లేదని తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థి రాత్రి ప్రధాన డెల్టా కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. శివప్రసాద్ కనపడకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం మూలస్థానం వద్ద ప్రధాన కాలువలో శివప్రసాద్ మృతదేహం లభ్యం అయింది. మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ ఘటనను తెలుసుకొని సమయానికి అటుగా వెళు తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వెంటనే అక్కడ ఆగి మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉండాలని, స్థానిక కూటమి నాయకులకు సూచించారు.

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

సిఐ సిహెచ్.విద్యాసాగర్‌కి వచ్చిన సమాచారం మేరకు స్థానిక పోలీసుస్టేషన్ సిబ్బందితో కలిసి చొప్పెల్ల, మూలస్థానం శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పేకాట శిబిరాలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 2760 నగదును స్వాధీనం చేసుకుని, పేక ముక్కలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

14 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- గోకవరం

గోకవరంలో బైక్‌లు చోరీ చేస్తూ, గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశామని వారి నుంచి 14 కేజీల గంజాయి, 16 బైకులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. గోకవరం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నార్త్ జోన్ డిఎస్‌పి వి.శ్రీకాంత్ ఈ వివరాలను వెల్లడించారు. కొంత కాలంగా మండలంలోని కొత్తపల్లి, గోకవరం గ్రామాలకు చెందిన కొంత మంది యువకులు చెడు వ్యసనాలకు బానిసయ్యారన్నారు. రాజమండ్రి పరిసర ప్రాంతాలకు చెందిన కొంతమంది యువకులతో కలిసి గంజాయి కోసం ఇళ్ల బయట పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్లు చోరీ చేస్తున్నారన్నారు. ఈ వాహనాలను ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయికి మారకం చేస్తున్నారన్నారు. వీరిపై పోలీసులు నిఘా ఉంచారన్నారు. శుక్రవారం ఎస్ఐ పవన్‌కుమార్ సిబ్బందితో గోకవరం శివారు కొత్తపల్లి రోడ్డు బాపనమ్మ తల్లి గుడి దగ్గర వాహనాల తనఖీ చేపట్టారన్నారు. కొత్తపల్లి నుంచి గోకవరం వైపుగా రెండు బైకులుపై వస్తున్న నలుగురు యువకులను ఆపడానికి ప్రయత్నం చేయగా, వారు తప్పించుకుని పారిపోయే ప్రయత్నం చేశారని తెలిపారు. ఎస్ఐ సిబ్బందితో వెంబడించి వారిని పట్టుకున్నారన్నారు. ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారని, ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. వీరి నుంచి రెండు బైకులు 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని విచారించగా కామరాజుపేట శివారు చెక్ పోస్టు పక్కన వాటర్ పైప్ లైన్ బ్రిడ్జి కింద దాచి ఉంచిన 14 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశారన్నారు. ఈ సమవేశంలో కోరుకొండ సిఐ సత్యకిషోర్, గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక అక్రమాలను అరికట్టాలి

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

ఇసుక అక్రమ తవ్వకాలు పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ కమిటీ సభ్యుల కు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో స్టాక్ యార్డుల ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహణ కొరకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. స్టాక్ యార్డులు వద్ద వాహనాల పార్కింగ్ వే బ్రిడ్జిలు వాహన రాకపోకలు రహదారుల స్థితిగతులను పరిశీలించి విక్రయాలకు అనువుగా జిల్లా రవాణా అధికారి ఆర్‌టిఒలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ భద్రతా నియమాలు ఉల్లంఘించకుండా పర్యవేక్షించాలన్నారు. స్టాక్ యార్డుల వద్ద వాహనాల పార్కింగ్కు అనువైన స్థలాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా ఇసుక లోడింగ్ కు మిషన్లు ఏర్పాటు చేసి జాప్యాలకు తావు లేకుండా త్వరి తగతిన సరఫరా అయ్యే లా చర్యలు తీసుకోవాల న్నారు. నదీ గర్భంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక తవ్వకాలు రానున్న అక్టోబర్ 15 వరకు నిర్వహించరాదని సూచించారు. ఇసుక విక్రయాలపై బృందాలను నియమించి ధరల వ్యత్యాసాలను గమనించి లోటుపాట్లు ఉంటే చక్కదిద్దాలన్నారు. ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజా సంతప్తి స్థాయిలపై అందిన ఫిర్యాదుల పట్ల ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. చిల్లరగా ఇసుక కంకర విక్రయాలు నిర్వహిస్తున్న వ్యాపారులను పిలిచి ఇసుక ఎక్కడ నుండి సరఫరా అవుతుందో ఆరా తీయాలన్నారు. 2009 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఇసుక తవ్వకాలను అందిన సాక్ రిపోర్టుపై విచారణ నిర్వహించి ఏజెన్సీలు ఒప్పందం కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిబంధనల కన్నా ఎక్కువ లోతుగా ఇసుక తవ్వకాలు నిర్వహించడం వంటి నిబంధనలను ఉల్లంగించినట్లయితే క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, గనులు భూగర్భ శాఖ ఎడి ఎల్.వంశీధర్ రెడ్డి, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, కె.మాధవి, డి.అఖిల, గ్రౌండ్ వాటర్ ఎడి ప్రత్యూష, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, పాల్గొన్న అధికారులు

భూసేకరణ పురోగతిపై సమీక్ష

కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్, ఎలైన్మెంట్ నరసాపురం బైపాస్ జాతీయ రహదారి ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు సేకరించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగు లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ రైల్వే, జాతీయ రహదారుల భవనాలు శాఖ అధికారులను ఆదే శించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రైల్వే లైన్ నరసాపురం బైపాస్ రోడ్డు భూసేకరణ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతుల నుండి సేకరించి రైల్వే రహదారులు భవనాల శాఖకు అప్పగించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగ్ లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో భూసేకరణ లో సాధించిన పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, కె.మాధవి, డి.అఖిల, జాతీయ రహదారులు, భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి .నిక్కి, క్రేజీ భూసేకరణ సూపరింటెండెంట్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల సుపరిపాలనలో తొలి అడుగు



కుందూరులో బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - యంత్రాంగం

సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శుక్రవారం కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, చేసిన అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, టిడిపి శ్రేణులు ప్రజలకు వివరించారు.

రామచంద్రపురం : కె. గంగవరం మండలంలో కుందూరు గ్రామానికి చెందిన ముగ్గురికి, అముజూరు గ్రామానికి చెందిన ఒకరికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వెళ్లిన మంత్రి సుభాష్‌కు ఆ గ్రామాల్లో పలువురు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని కూటమి పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మంత్రి సుభాష్ స్పందిస్తూ శనివారపు మని రాజుకు రూ.10 వేలు, కాకినాడ చిట్టియ్యకురూ. 5 వేలు, చాపల చిన్న వీర్రాజుకి రూ. 5 వేలు, అముజూరు కు చెందిన ఖండవల్లి శ్రీధర్మ తేజకు రూ.10 వేలు వెరసి రూ. 30 వేలు వారి వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కు రూపంలో అందించారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు ఉన్నారు. **ఆలమూరు:** కూటమి ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తుందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా మండలంలోని చెముడులంకలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** వన్నెచింతలపూడి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసి ఎమ్మెస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమూడ ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ ఎంపిపి బోర్ర ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** టేకి, మాచర, గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దాసరి శ్రీనివాస్, బలవరెడ్డి సత్తిబాబు, పుచ్చల శ్రీనివాస్, అల్లూరి రామకష్ణ చౌదరి, గుడాల జయబాబు, మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని 3, 13, 18 వ వార్డులో శుక్రవారం రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో పిల్లి నాగరాజు, గొల్లపల్లి గోపి, వీళ్ల వీరస్వామి నాయుడు, కట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



చెముడులంకలో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు



వన్నె చింతలపూడిలో పాల్గొన్న ఎంఎల్ఎ ఆనందరావు తదితరులు



ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేస్తున్న గుడ్‌సీడ్ ఫౌండేషన్

ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేత

ప్రజాశక్తి - అమలాపురం

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను శుక్రవారం అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మురమళ్ళ పశువుల్లంక కు చెందిన పోలిశెట్టి పద్మావతి సమస్యను పలువురు రమణారావు దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన రమణారావు శుక్రవారం అమలా పురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా పద్మావతికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఆమె బంధువులు నాగ సాయి, శివ దుర్గా కుమార్‌లకు గుడ్ సీడ్ ఫౌండేషన్, మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అందజేశారు. ఆక్సిజన్ కాన్సం ట్రేటర్ ను అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు కు పద్మావతి ఆమె కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమం లో పందిరి సుబ్బరాజు, ముత్తాబత్తుల గణేష్, ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీ ప్రసాద్, పరమట రాజేష్, కుంచె అర్జున్, పొలినాటి భీమేష్, దోనిపాటి రాంబాబు, బల్లా చినరాజా తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం రోశయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్‌కొణిజేటి రోశయ్య 92 జయంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండపేట మయూరి వృద్ధాశ్రమం లో వద్దులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్ళకూరి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల గుప్తా, పిఆర్ఓ నాళం కిట్టు, ఉపాధ్యక్షులు కంచర్ల ప్రసాద్, వాసవి సేవాదళ్ ఛైర్మన్ కేశవరపు శ్రీనివాస్, మద్దుల సుబ్బారావు తదితరులు, పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** రోశయ్య జయంతిని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కంకటాల నవీన్, వరదా శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంగర పిహెచ్‌సి వైద్యాధికారిగా అనంత రామకృష్ణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర పి హెచ్ సి వైద్యాధికారిగా డాక్టర్ బి.అనంత రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆలమూరు మండలం చొప్పెల్ల పిహెచ్‌సిలో పనిచేస్తున్న ఆయనను అంగర పిహెచ్‌సికి వైద్యాధికారికిగా నియమించారు. అంగర పిహెచ్‌సికి వైద్యాధికారిని నియమించడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అంగర, పడమరఖండ్రిక గ్రామాల సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

డిప్యూటీ ఎంపిడిఒగా చిన్న అబ్బులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలం డిప్యూటీ ఎంపిడిఒగా డి.చిన్న అబ్బులు నియమితులయ్యారు. ఆయన శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయనను పంచా యతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు కట్టుంగ కార్యదర్శి చంద్రశేఖర్ ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపిడిఒగా పనిచేశారు.

సాంబశివరావు అక్రమ అరెస్టుకు ఖండన

ప్రజాశక్తి - రామచంద్రపురం

సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పాపారావు అలియాస్ సాంబశివరావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామనిపిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకట్ల వెంకటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమ శంకరం, పివైఎల్ నాయకులు చింతా రాజా రెడ్డి, అంబటి కృష్ణ అన్నారు., తక్షణమే ఆయనను కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడారు.

ఎంపిడిఒ రాజుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

పినపళ్లలో ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఎంపిడిఒ ఎ.రాజును ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాల్లో ఉత్తమ సేవలకుగాను అవార్డు పొందారు. దీంతో శుక్రవారం సర్పంచ్ సంగీత సుభాష్, ఎంపిటిసి సభ్యుడు పెద్దిరెడ్డి పట్టాభి, ఉప సర్పంచ్ రాణి శ్రీనివాస్, కూటమి నేతలు నామాల సుబ్బారావు, వక్కపట్ల లచ్చిబాబు తదితరులు ఎంపిడిఒ రాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి పోలరాజు, ఒఎన్‌జిసి అధికారులు కె.శ్రీకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

బాలికలకు క్రమశిక్షణతో మెలగాలని ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో టెన్త్ క్లాస్ విద్యార్థిని, విద్యార్థులకు శుక్రవారం మానసిక నైపుణ్యాలు ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి అనే అంశాన్ని తరగతి గదిలో వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లాంటివి ఉపయోగించరాదని తెలిపారు. శక్తి యాప్ గురించి వివరించి అందరూ యాప్ ఉపయోగాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు పి.శేఖర్ మాట్లాడుతూ చదువు మీద దృష్టి నిలపాలన్నారు. కార్యక్రమములో పీడీ ఆని శ్రీనివాస్, ఉమ, టీచర్స్, మహిళా పోలీస్లు దుర్గ, శ్యామల పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 62వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షా రామంలో ఆయన చిత్ర పటానికి నియో జకవర్గం ఎంబిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు నూలు దండలు వేసి శుక్రవారం నివాళులు అర్పించారు అనంతరం యాట్ల మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వెంక య్య కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో మేడిశెట్టి శ్రీనివాస్, పెద్దిరెడ్డి సుబ్బారావు, కొత్తగల్ల భీమశంకరం కోటి కొండ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం పరిశీలన


ప్రజాశక్తి - కపిలేశ్వరపురం.

మాచర గ్రామంలో నిర్మిస్తున్న ఒసి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత లోపం లేకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, మాజీ ఎంపిటిసి సభ్యుడు గుడిసె ప్రకాశరావు, వనుం వెంకన్న, కోన భగవాన్, గుడాల వెంకటరమణారావు, గొడవర్తి సత్యనారాయణ, మేడిశెట్టి సూరిబాబు, బొక్కా సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎంఎల్ఎ వేగుళ్ల సమీక్ష

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వెదురుమూడి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం అధికారులు, వినియోగదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో పలు సమస్యలపై ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఇ రాజేశ్వరి, డిఇ రత్నాలరావు, ఎడి శ్రీధర్, ఎఇ సత్యనారాయణలను ఎంఎల్ఎ వేగుళ్ళ విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వినియోగదారులు పలు సమస్యలను విద్యుత్ అధికారులు, ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో నలుగురు లైన్‌మెన్ల కొరత ఉందని విద్యుత్ శాఖ అధికారులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకువచ్చారు. లైన్‌మ్యాన్‌లను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఇ రాజేశ్వరికి ఎంఎల్ఎ వేగుళ్ళ విజ్ఞప్తి చేశారు. టేకి గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందన్నారు. ఆదార్ లింక్ తప్పిదాలు వలన విద్యుత్ వాడకం యూనిట్లు ఎక్కువ నమోదు అయ్యి కొందరికి తల్లికివందనం సొమ్ములు జమకావడం లేదని ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి సమావేశంలో వివరించారు. ఇటువంటి సమస్యలతో విద్యుత్ కార్యాలయానికి వచ్చిన వారికి ఆధార్ లింక్ సరిచేస్తున్నా మని ఎఇ సత్యనారాయణ తెలిపారు. ప్రతీ మండల సర్వ సభ్య సమావేశానికి విద్యుత్ అధికారులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎంపిపి సత్యవేణికి ఎస్ఇ రాజేశ్వరి హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ మండపేట నియోజక వర్గంలో ఎక్కువ విద్యుత్ సమస్యలు కపిలేశ్వరపురం మండలంలోనే ఉన్నాయని అన్నారు. పిఎం సోలార్ ఘర్ వేసుకోవడం వలన విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ ఉత్పత్తిదారులవుతారని ఎంఎల్ఎ వేగుళ్ల అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లకు రాయితీ పై ప్రభుత్వం సరఫరా చేసే సోలార్ పలకలు వేసుకోవాలని వినియోగదారులకు ఎంఎల్ఎ వేగుళ్ల విజ్ఞప్తి చేశారు. అనంతరం పిఎం సోలార్ ఘర్ పోస్టర్‌ను ఎంఎల్ఎ వేగుళ్ళ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గ్రామాల విద్యుత్ సమస్యలు పై ఆయా గ్రామాల సర్పంచ్ లు అధికారులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిఎమ్ ఎస్ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, ఎంపిపి మేడిశెట్టి సత్య వేణి, వైస్ ఎంపిపి గుణ్ణం భాను ప్రసాద్, టిడిపి శ్రేణులు పువ్వుల చిట్టి బాబు, పుత్సల శ్రీనివాస్, నెక్కంటి శ్రీరామ్ జీ, డిఇ రత్నాలరావు, ఎడి శ్రీధర్, ఎఇ సత్య నారాయణ, అధిక సంఖ్యలో వినియోగదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యలపై మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల



ఆర్థిక సాయం అందజేస్తున్న విద్యార్థులు

బాధితునికి విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి విద్యార్థులు శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. వాడపాలెంకు చెందిన ఎ.వీర భద్రం కిడ్నీ సమస్యతో హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు. ఆయన చికిత్స నిమిత్తం రూ.35 లక్షల వరకూ ఖర్చు అవుతు౦దని డాక్టర్లు తెలియజేశారు. వారి పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో దాతలు ఆదుకోవాలని కోరారు. వాడపాలెం హైస్కూల్ విద్యార్థులు రూ.12 వేలు, సర్పంచ్ టి.బాబు రూ.10 వేల సాయం చేశారు. సొమ్మును సర్పంచ్ బండారు బులితాత చేతుల మీదుగా బాధితుని కుటుంబానికి అందజేశారు.